# తెల్లపొగ

ఊపిరి బిగబట్టి ఎదురుచూస్తున్నాం.

గది ఎంత నిశ్శబ్దంగా ఉందంటే, ఆమడ దూరంలో, ఆరుబయట ఆకు కదిలినా అది గుండెలదిరే శబ్దంలా వినిపించేంత నిశ్శబ్దంగా ఉంది.

'నిజంగా మనపిలుపు వాటికి అందిందంటావా?' గుసగుసగా అడిగాను పరమ్మాతను.

పరమాత్మ నాకు ఈ మధ్యనే పరిచయమయ్యాడు. అతడి విచిత్రమైన ప్రవర్తన, గమ్మత్తయిన మాటతీరు నన్ను ఆకర్షించాయి. అన్నిటికన్నా, అతడు చేస్తున్న ప్రయోగం నన్ను అమితంగా ఆకర్షించింది.

నేను కథలు రాస్తానని తెలిసి ఓరోజు 'నీకో ఆసక్తికరమైన విషయం చెప్తానన్నాడు' పరమాత్మ.

'నేను చాలా విచిత్రమైన ప్రయోగం చేస్తున్నాను. నా ప్రయోగం విజయవంతమైతే మాత్రం ప్రపంచం అనూహ్యమైన రీతిలో రూపాంత రం చెందుతుంది' అన్నాడు.

నాకు కుతూహలం కలిగింది 'ఏమిటా ప్రయోగం' అడిగాను.

'ప్రయోగం గురించి చెప్పేముందు నీకు ప్రయోగానికి ప్రాతిపదిక గురించి చెప్పాలి' అన్నాడు.


'వినటానికి నేను సిద్ధం' అన్నాను.

'ఈ ప్రపంచంలో ప్రతిదానికీ ఓ సరిహద్దు ఉంటుంది. ఉదయాస్తమ యాల నడుమ సంధ్యాకాలం ఉంటుంది. నెమ్మదిగా వెలుతురు చీకటిలా మారుతుంది. మళ్లీ చీకటి వెలుతురుల నడుమ ఉషోదయం



# హారర్ స్టోరీ

## కస్తూరి మురళీకృష్ణ



ఉంటుంది. ఇలాంటి 'సంధి' విశ్వంలో ప్రతి అంశానికీ ఉంది'.

'అయితే?'

'మరో సిద్ధాంతం ప్రకారం మనకు మన విశ్వం తెలుసు. కానీ మనకు తెలియని అనేక విశ్వాలున్నాయి. దీన్ని 'మల్టిపుల్ యూనివర్సెస్ థియరీ' అంటారు. ఎలాగయితే వాతావరణం అంతమయి, శూన్యంతో అంతరిక్షం ప్రారంభమయ్యే ప్రాంతంలో ఓ రూపాంతర సరిహద్దుంటుందో అలాగే, ఒక విశ్వం నుంచీ మరో విశ్వం నడుమ కూడా సరిహద్దులు ఉండి ఉండాలి'.

'మీ బహువిశ్వాల సిద్ధాంతం వింటుంటే నాకు మనవాళ్లు చెప్పిన పధ్నాలుగు లోకాల ప్రతిపాదన గుర్తుకువస్తోంది' నాకూ కాస్త తెలుసన్నట్టు నిరూపిస్తూ చెప్పాను.

నవ్వాడు పరమాత్మ.

'ఈ రెండు సిద్ధాంతాలను కలిపి చూడు' అన్నాడు.

'నాకేమీ తోచటం లేదు' అన్నాను.

'నా ప్రయోగానికి నాందీ ప్రస్తావన ఇది' అన్నాడు. నిట్టూర్చి కొనసాగించాడు.

'ఎలాగయితే ఒక అంశం మరో అంశంగా రూపాంతరం చెందటానికి నడుమ ఒక 'సంధి' స్థలం ఉంటుందో, అలాగే, ఆత్మశరీరాన్ని వదలి పైలోకాలకు వెళ్లేందుకు ఓ సంధి స్థలం ఉండాలి కదా?'

ఒక్క నిముషం ఆలోచించి తల ఊపాను. 'తార్కికంగా ఉండాలి' అన్నాను.

'దీనికి బహువిశ్వాల సిద్ధాంతాన్ని అన్వయిస్తే, శరీరాన్ని విడిచిన ఆత్మనో, ప్రాణమో, దారిలో ఈ రూపాంతరం చెందటానికి ఓ సంధి విశ్వం అవసరమౌతుంది కాబట్టి, ఎక్కడో ఓ చోట దయ్యాలు, ప్రేతాత్మలు ఉండే విశ్వం ఉండి ఉండాలి కదా!'

ఎందుకో ఒళ్లు జలదరించింది. తలకూడా ఊపలేక పోయాను.

'అలా మనిషికీ దేవుడికీ నడుమ ఉండే దయ్యాల విశ్వం లేక దయ్యాల లోకం కనుక్కోవాలన్నది నా ప్రయత్నం' అన్నాడు.

ఈ ప్రయోగం కోసం ఇంటినే ఓ ప్రయోగశాలగా మార్చుకున్నాడు. రాత్రింబవళ్ళు ప్రయోగాలు చేస్తుండేవాడు. రకరకాల తరంగ దైర్ఘ్యాలలో (ఫ్రీక్వెన్సీ) సందేశాలు విశ్వంలోకి వెదజల్లేవాడు.

మంత్రాక్షరాలు, బీజాక్షరాలే కాదు వివిధ భాషల్లోని అక్షరాల కలయికలనూ విశ్వంలోకి పంపేవాడు.

నేను అప్పుడప్పుడూ వచ్చి అతడి ప్రయోగాలు ఎలా సాగుతున్నాయో తెలుసుకుంటుండే వాడిని. చికాకు కలిగినప్పుడు 'ఇది అర్థం లేని ప్రయాస' అనే వాడిని.

'ఒకప్పుడు చంద్ర మండలంలో అడుగుపెట్టడం కూడా పగటి కల అనే వారు. ఆకాశంలో ఎగరాలన్న ప్రయత్నాలను వృథాప్రయాసగా భావించే వారు. ఈ ప్రపంచంలో ఏదీ అసంభవం కాదు. ఏదీ అనూహ్యం కాదు. ఇవ్వాల్టి అనూహ్యం రేపు సర్వసాధారణం అవుతుంది. ఇవ్వాళ్ల అసంభవమన్నది రేపు నిత్య కృత్యమవుతుంది' అనే వాడు.

అందుకే 'అర్జెంటుగా, రా' అని పరమాత్మ పిలవగానే పరుగెత్తుకు వచ్చాను.

'నా ప్రయోగం విజయవంతమయ్యే రోజు వచ్చింది' అన్నాడు.

'ఏమిటి దయ్యాల లోకం దొరికిందా?' అడిగాను వ్యంగ్యంగా, మనసు లోని భయాన్ని దాచుకుంటూ.

'దొరికినట్టే ఉంది. నేను విశ్వంలో వెదజల్లిన అనేకానేక సందేశాలలో ఓ సందేశానికి సమాధానం వచ్చింది' అన్నాడు పరమాత్మ.

'ఏమిటా సమాధానం' ఆత్రంగా అడిగాను.

చూపించాడు ప్రొఫెసర్. ఓ గాజుపెట్టెలో ఉందది. దాన్ని చూస్తూనే నిరాశగా అనిపించింది.

కాలిపోయిన కాగితం అది. చిన్నప్పుడు కాగితాన్ని కాల్చి, అది నల్లగా కాలగానే, చిదిమి బూడిద చేసి గాలిలో ఎగురవేయటం నాకు ఆనందమైన ఆటలా ఉండేది.

'కాలిన కాగితం సమాధానం ఎలా అవుతుంది?' అడిగాను.

గాజుపెట్టె నా చేతిలో పెట్టి 'తెరువు' అన్నాడు.

తెరిచాను. చిత్రం ఏమీ లేదు.

ఎక్కడ పోయిందో కాలిన కాగితం!

పెట్టె మూసేశాను.

చిత్రం... పెట్టెలో నల్లగా కనిపిస్తోంది కాలిన కాగితం!

పరమాత్మవైపు అయోమయంగా చూశాను.

ఆ 'కాగితం ప్రాణానికి సంకేతం. కాలిన కాగితం బూడిదయి గాలిలో ఎగిరి పోతుంది. కానీ ఇది కాలింది కానీ బూడిద కాలేదు. అటూ ఇటూ కాని సరిహద్దులో ఉండటానికి ఇది నిదర్శనం' చెప్పాడు పరమాత్మ.

'మరి ఈ మాయమవటం?'

'అది మన వాతావరణానికి చెందినదికాదు. ఎలాగయితే మన వాతా వరణంలో దయ్యాలు కనబడవో, అలాగే, ఆ లోకం నుంచి వచ్చిన ఈ సందేశం కూడా మన లోకంలో కనబడదు. ఆ పెట్టెలో మూతవేస్తే వారి వాతావరణం ఉంటుంది. అందుకని కనిపిస్తోంది. ఇంతకన్నా వేరే నిరూపణ ఏం కావాలి? దయ్యాల లోకం ఉందని' గర్వంగా అడిగాడు పరమాత్మ.

తల అడ్డంగా ఊపాను. 'నాకు నమ్మబుద్ధి కావటం లేదు' అన్నాను. 'లోపలి కాగితం కనబడటం లేదు. మన వాతావరణంలో. మరి అక్కడి నుంచి వచ్చిన గాజుపెట్టె ఎలా కనబడుతోంది?' అడిగాను.

'రాత్రికి రా చూపిస్తాను' అన్నాడు పరమాత్మ.



## మీరే డిటెక్టివ్!?

**నిర్వహణ: అన్య**

### ద్రాక్షతోటలు

వైను వ్యాపారం లోకి ప్రవేశించాలనుకుంటున్న పియేర్ జిబ్రాల్ట్ ఒక విలాస భవనంలో, నగరంలోని సంపన్నులందర్నీ విందుకాహ్వానించాడు. ఒక స్నేహితునితో కలిసి అతిథిగా వెళ్లిన డిటెక్టివ్ కదంతా ఒక మాయాలోకం లాగున్నది. ఈ భోజనానికి, ఈ మద్యానికి అంతుండదా! అంతలో ఒక చిల్డ్ రెడ్ వైన్ బాటిల్ ఓపెన్‌చేసి గ్లాసులోకి వంపాడు జిబ్రాల్ట్.

రుచి చూసి బాగుందన్నాడు డిటెక్టివ్.

''నిన్నిక్కడికి తీసుకొచ్చింది బాగుందని సర్టిఫై చెయ్యటానికి కాదు'' అన్నాడు మిత్రుడు.

''మరేం చెప్పాలి?''

''జిబ్రాల్ట్‌కు వ్యాపారంలో పెట్టుబడి పెట్టటానికి భాగస్వాములు కావాలి''.

''అయితే, నేనేం చెయ్యాలి?''

''అతడు ఫ్రెంచి ద్రాక్షతోటల్ని కొనాలనుకుంటున్నాడు. ముఖ్యంగా, బోర్డూ ప్రాంతంలో అత్యంత సారవంతమైన భూములున్నాయట. అక్కడ అత్యంత శ్రేష్ఠమైన ద్రాక్షపంట పండుతుందట. వాటి నుండి బెస్ట్ క్వాలిటీ వైన్ తయారు చెయ్యచ్చట. ఆ తోటల్ని కొనుక్కుంటే మనం కూడా త్వరలో కోటీశ్వరులం కావచ్చు''.

''ఎంత కావాలేమిటి?''

''ఎంతా! ఓ మిలియన్ డాలర్లు. నువ్వుకూడా ఏమైనా పెట్టుబడి పెడతావేమోనని తీసుకొచ్చాను''.

''మిలియన్ కాదు గదా, ఒక్క డాలర్ కూడా యివ్వను'' అన్నాడు డిటెక్టివ్.

డిటెక్టివ్ నిరాకరించటానికి కారణమేమిటి?

**సమాధానం:** జిబ్రాల్ట్ నయవంచకుడే తప్ప వైన్ ఎక్స్‌పర్ట్ కాదు. ఎందుకంటే అత్యంత సారవంతమైన నేలలో అత్యంత శ్రేష్ఠమైన ద్రాక్షలు పండవు. బర్గండీ రెడ్‌వైన్‌కు కావలసింది 'బెస్ట్' క్వాలిటీ ద్రాక్షలు కానేకాదు. (చవకబారు ద్రాక్షలు కావాలి). రెడ్‌వైన్ బాటిల్ చిల్డ్‌గా వున్నప్పుడు ఓపెన్ చెయ్యకూడదు. సర్వ్ చెయ్యటానికి ఓ గంట ముందే ఓపెన్‌చేసి రూం టెంపరేచర్‌లో వుంచాలి.

అందుకే చీకటి పడుతూంటే వచ్చాను.

పరమాత్మతో పాటు అలాగే ప్రయోగశాలలో కూచున్నాను.

పైకప్పు నుంచి ఏదో ట్యూబులాంటిది గది మధ్యలో ఉంది. దాని క్రింద ఓ పల్చటి పదార్థంపై గాజుపెట్టెను ఉంచాడు పరమాత్మ. ఆ పెట్టెలో తెల్లకాగితం ఉంది.

'ఆ కాగితంపై మిమ్మల్ని కలవాలనుంది – అని రాశాను' చెప్పాడు పరమాత్మ నాతో. ఇద్దరం ఊపిరి బిగబట్టి ఎదురు చూస్తున్నాం.

క్షణాలు, నిముషాలయ్యాయి. నిముషాలు గంటలవుతున్నాయి. కానీ ఎలాంటి కదలిక లేదు. ఎలాంటి స్పందన లేదు.

నాకు ఓ పక్క ఎందుకో తెలియని భయం కలుగుతోంది. మరోవైపు విసుగు వస్తోంది.

ఇలా ఎంతసేపు నిశ్శబ్దంగా, ఒక చోట కదలకుండా కూచోవాలి.

ఉండి ఉండి పరమాత్మ కంప్యూటర్ నుంచి ఏవోవే సందేశాలు పంపు తున్నాడు.

ఆ తరువాత ఆశగా ట్యూబ్‌వైపు చూస్తున్నాడు.

నేను విసుగు పట్టలేకపోయాను. దయ్యాలు లేవు. పాడు లేవు. ఈ పిచ్చి దయ్యపు వేటగాడి మీద ఓ మంచి ఘాటైన వ్యంగ్య కథ రాయాలని నిశ్చయించుకున్నాను.

విసుగ్గా అడిగాను 'నిజంగా మన పిలుపు వాటికి అంది ఉంటుం దంటావా?' అని. ఒక్కసారిగా ఒళ్లు జలదరించింది

పరమాత్మ దృష్టి మామూలుగా లేదు. వింతగా, విచిత్రంగా ఉంది. కళ్లల్లో ఏదో అనూహ్యమైన, అద్భుతమైన దృశ్యం చూస్తున్న భావన ఉంది.

అది చూసి నా రోమాలు నిక్కపొడుచుకున్నాయి.

అతడి చూపును అనుసరించాను.

అతడి దృష్టి గాజు పెట్టెపై కేంద్రీకృతమయి ఉంది.

కానీ... అక్కడేమీలేదు.. కాదు... కాదు... ఏదో ఉంది.

ఊపిరి బిగబట్టి కళ్లు చికిలించి చూశాను.

ఒక విచిత్రమైన భావన కలిగింది.

కళ్లకేమీ కనబడటం లేదు. కానీ ఏదో ఉందన్న భావన మనసుకు కలుగు తోంది. అక్కడ ఏదో ఉందని బుద్ధి అంటోంది.

'ఏమౌతోంది?' అడగాలని నోరు తెరిచాను.

'ష్' అన్నాడు పరమాత్మ. ఎంత నొక్కిపట్టి అన్నాడంటే, నేను దగ్గరలో ఉంటే పీక పిసికేసే వాడే అనిపించింది.

అంతలో... గదిలో ఏదో ఉందన్న భావన బలంగా కలిగింది.

నీడ ఊపిరి పీలుస్తున్నంత అతి మృదువైన కదలిక ఏదో జరుగుతున్నట్టు అనిపించింది.

అంతలో... నా కళ్లను నేనే నమ్మలేక పోతున్నాను.

ఒక సన్ననిదారం లాంటి పొగ ఆ ట్యూబ్‌లోంచి గదిలోకి వస్తోంది.

నా వొంట్లో వణుకు ప్రారంభమయింది. నోరెండి పోతోంది. గొంతు తడారి పోయింది.

నాకు తెలుస్తోంది. నా శరీరం నా అధీనం తప్పుతోందని.

పరమాత్మవైపు చూశాను.

కళ్లు పెద్దవిచేసి ఆ వైపే చూస్తున్నాడు. అతని ముఖం వింత ఆనందంతో వెలిగిపోతోంది.

ట్యూబులోంచి వస్తున్న పొగ, గాజు పెట్టెను తాకుతోంది. గాజు పెట్టెను తాకి నెమ్మదిగా, అతి నెమ్మదిగా పైకి ఎగుర్తోంది.

అలా ఎగిరినప్పుడు ఆపొగ నవ్వినట్టు అనిపించింది. అది నా భ్రమ అనుకున్నాను. పరమాత్మ వైపు చూశాను.

పరమాత్మ నవ్వుతున్నాడు.

ఒళ్లు గగుర్పొడిచింది.

పరమాత్మ నవ్వుకు అది ప్రతిస్పందననా?

పరమాత్మకు దగ్గరగా జరిగాను.

అప్పుడు గమనించాను. పరమాత్మ చేతులు కంప్యూటర్ కీ బోర్డుపై ఆగకుండా కదులుతున్నాయి.

కాదు... ఎవరో అతనిచేతులు పట్టుకుని కదలిస్తున్నట్టు, కదులుతున్నాయి.

భయంతో నా రక్తం గడ్డ కట్టుకునిపోయింది.

నెమ్మదిగా, అతినెమ్మదిగా, తెల్లటిపొగ పరమాత్మ కాళ్ల చుట్టూ తిరుగుతోంది.

పొగను జాగ్రత్తగా గమనించాను.

అది పొగలా లేదు. అసలింతవరకూ అలాంటి దాన్ని నేను ఎప్పుడూ చూసి ఉండలేదు. తెల్లటి దారం, తెల్లటి పొగ, సన్నటి దూది పింజలను కలిపి ఏదైనా కొత్త పదార్థం సృష్టిస్తే ఏర్పడే పదార్థంలా ఉంది.

దాన్ని చూస్తుంటే, అది ఆ గదిలో ఎంతో ఆప్యాయంగా తిరుగుతున్నట్టు అనిపిస్తోంది.

ఎన్నోఏళ్ల తరువాత సన్నిహితులను పలకరిస్తున్నట్టు అనిపిస్తోంది. మరచిపోయిన మధురజ్ఞాపకాన్ని గుర్తు చేసుకుంటున్నట్టు అనిపిస్తోంది.

నెమ్మదిగా, అతి నెమ్మదిగా అది గదిలో విస్తరించటం తెలుస్తోంది.

నా మనసులో భయం పెరిగింది. క్షణక్షణానికీ అది తీవ్రమవుతోంది.

'పరమాత్మ... ఏమిటీ పొగ?' నోరు పెగిలింది అతికష్టంమీద.

ఒక్కసారిగా గదిలో మార్పు వచ్చినట్టు అనిపించింది.

అంతవరకూ నా ఉనికిని పట్టించుకోని పొగ నావైపు తిరిగినట్టు తోచింది.

నా గుండె జారిపోయింది.

పరమాత్మవైపు భయంగా చూశాను. మాట్లాడినందుకు తిడతాడనుకున్నాను. కానీ అతడిని చూసిన నా భయం ద్విగుణీకృతమయింది.

పొగ దారంతో కట్టినట్టు పరమాత్మను చుట్టేస్తోంది.

నాకేం చేయాలో తోచటం లేదు.

గదిలో ఉండాలో, పారిపోవాలో అర్థం కావటం లేదు. నేను చూస్తున్నది నిజమో, అబద్ధమో తెలియటం లేదు.

నేను గదిలోంచి వెళ్లిపోవాలనుకున్నాను.

'పరమాత్మ' పిలిచాను నెమ్మదిగా.

అతడి చుట్టూ పొగదట్టంగా అలముకుంటోంది.

అప్పుడు గమనించాను... ఎవరో వెయ్యిచేతులతో

పరమాత్మను చుట్టేస్తున్నట్టునిపిస్తోంది. అతని శరీరాన్ని బలంగా వెయ్యి దిక్కులు లాగుతున్నట్టు అనిపిస్తోంది. అతడికి ఊపిరి అందుతున్నట్టు లేదు.

'పరమాత్మా' అంటూ అతడిని లాగాలని చెయ్యి సాచాను.

ఆ తరువాత జరిగింది చెప్పటానికి నాకు మాటలు రావటం లేదు. కానీ జరిగింది నా మెదడుపై ముద్రితమైపోయింది. నా కళ్లల్లో నివసిస్తోంది.

నా శరీరం లోంచి శక్తివంతమైన విద్యుత్ ప్రవహించిన భావన కలిగింది. నా శరీరం ఏ అణువుకు ఆ అణువుగా విడిపోయి విభ్రమంగా స్పందిస్తున్నట్లు అనిపిస్తోంది.

నోట మాటరావడం లేదు. శరీరం మొత్తం ఏదో వాయిద్యంలా మోగుతున్న భావన కలుగుతోంది.

కానీ... కానీ... పరమాత్మ గాల్లో తేలుతున్నాడు. పొగ అతడిని మోసుకు పోతోంది.

ఎక్కడికి?

పరమాత్మ పెనుగులాడుతున్నాడు. ఏదో అంటున్నాడు.

నా కళ్లముందు వెయ్యి సూర్యుల విస్ఫోటనాలు జరుగుతున్నాయి. చెవుల్లో సహస్ర సముద్రాల తుఫాను ఘోష వినిపిస్తోంది. మెదడులో విశ్వాలు లయమౌతున్న హోరు వినిపిస్తోంది.

అంతలో....

ఆ పొగసర్వం ఒక చోటచేరి పరమాత్మను ట్యూబు వైపుకు లాక్కు పోతోంది.

జరిగేది నాకు అర్థమయింది.

ఎక్కడి నుంచి వచ్చిందో తెలివి. పరమాత్మవైపు లంఘించాను.

ఒళ్లంతా స్పర్శజ్ఞానాన్ని కోల్పోవటంతో పరమాత్మను పట్టుకున్నా ఎలాగూ అనిపించలేదు. అతని కాలు దొరకబుచ్చుకున్నాను.

కానీ నా కన్నా శక్తివంతమైనదేదో పరమాత్మను ట్యూబువైపు లాగుతోంది.

నేను శక్తినంతా ఉపయోగించి, పిచ్చిపట్టినట్టు పరమాత్మను లాగుతున్నాను.

పిచ్చికాదు.. దయ్యం పట్టినట్టు లాగుతున్నాను.

ఏం జరుగుతూందో అర్థం కావటం లేదు. కానీ కాస్సేపటికి పరమాత్మ సగం శరీరం ట్యూబులోకి వెళ్ళిపోయింది.

నాకేమీ బోధ పడటం లేదు.

ఎందుకంటే ఆ ట్యూబు రంధ్రం చిన్నది. కానీ పరమాత్మలాంటి మనిషి ట్యూబులోకి ఎలా దూరగలుగుతున్నాడు.

హఠాత్తుగా, క్షణకాలం సేపు పరమాత్మ చుట్టూ ఉన్న పొగ అడ్డు తొలగి, మళ్లీ శక్తి పుంజుకుంటున్నట్లు అతడిని చుట్టు ముట్టింది.

ఆ క్షణకాలంలో నాకు కనిపించిందాన్ని మరిచిపోలేను.

ట్యూబ్‌ను తాకిన పరమాత్మ శరీరం పొగలా మారిపోతోంది. అతడిని లాగుతుండడం వల్ల నేను ట్యూబుకు దగ్గరవుతున్నాను.

నా కళ్లముందే విలవిలలాడుతూ, కేకలుపెడుతూ పరమాత్మ ట్యూబులోకి అదృశ్యమయ్యాడు. చివరిగా అతని పాదాలు కొట్టుకున్నాయి. ఆపై తెల్లటి పొగగా మారిపోయాయి.

స్థాణువై అటే చూస్తున్న నాకు, మళ్లీ ట్యూబులోంచి పొగరావటం కనిపించింది.

ఇక ఆగలేదు నేను.

ఎక్కడినుంచి వచ్చిందో బలం తెలియదు. ఒక్క ఉదుటున లేచి నిలబడ్డాను.

దయ్యం పట్టినవాడిలా గదిలోని కంప్యూటర్లను విరగ్గొట్టాను. వెనక్కి తిరిగి చూడకుండా ఇంట్లోంచి బయటకు పరుగెత్తుకు వచ్చాను.

ఎలా ఇల్లు చేరానో తెలియదు. ఊరు వదిలి వెళ్లిపోవాలన్న ఆలోచన తప్ప మరొకటిలేదు. చేతికందిన బట్టలు బ్యాగులో కుక్కి పరుగెత్తాను బస్టాండ్ వైపు.

బస్టాండ్ సగం దూరంలో ఉండగా వినిపించిందా శబ్దం.

పెద్ద శబ్దంలో పరమాత్మ ఇల్లు పేలిపోయింది. వెనుతిరిగి చూడలేదు నేను.

***

అందరూ పరమాత్మ గ్యాస్ సిలండర్ పేలటం వల్ల చచ్చిపోయాడనుకుంటున్నారు. నిజం నా ఒక్కడికే తెలుసు. కానీ నేను నిజం చెప్పినా ఎవరూ నమ్మరు. అర్థం చేసుకోరు. అందుకే ఎవ్వరికీ ఈ విషయం నేను చెప్పటం లేదు. అలాగే తెల్లపొగను చూసినప్పుడల్లా నేనెందుకు వణికి పోతానో ఎవ్వరికీ అర్థం కాదు.

## మనమీదేనర్రోయ్!

సరసి

